కర్నూలు | నంద్యాల వార్త

24 డిసెంబరు 2022 శనివారం పేజీలు 4

# కమశిక్షణకు మారు పేరు ఏ.బి.వీ.పి.. : టీజీ వెంకటేష్

**: అఖిల భారత విద్యార్థి పరిషత్ 41వ మహాసభలు**



**కర్నూలు, డిసెంబరు, 23, భ్రాతవార్త :** నగరంలోని ఏ క్యాంపు మాంటిసోరి పాఠశాల ఆవరణలో జరిగిన అఖిల భారత విద్యార్థి పరిషత్ 41వ మహాసభల్లో ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీకాంత్ బొల్ల, ప్రతినిధులు ఆశిష్ చౌహాన్, పార్థసారథి, నాగఫణి, మాంటిసోరి విద్యాసంస్థల డైరెక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తాను పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పటి నుంచి అఖిల భారత విద్యార్థి పరిషత్ లో అనుబంధం ఉందని గుర్తు చేశారు .ఆ సమయంలోనే ఒక మ్యాగజైన్ కూడా నిర్వహించినట్లు వివరించారు. ఏబీవీపీ అంటే ఒక క్రమశిక్షణ, జాతీయభావం, దేశభక్తిల కలయికగా అభివర్ణించారు. తాను చదువుకునే రోజుల్లో ఆంధ్ర యూనివర్సిటీ నుంచి ప్రస్తుత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాయలసీమలో ఎస్వీ యూనివర్సిటీ నుంచి తాను, తెలంగాణ నుండి ఇంద్రసేనారెడ్డి అధ్యక్షులుగా ఉండే వారం అని వివరించారు. ఏబీవీపీ అనంతరం యువమోర్చాతో అనుబంధాన్ని కొనసాగించామని చెప్పారు. రాజకీయపరంగా ఏ పార్టీలో ఉన్నప్పటికీ ఏబీవీపీ పట్ల తన అభిమానం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు .ఏబీవీపీ విద్యార్థులు అంటే ధైర్యానికి మారుపేరుగా ఆయన వివరించారు.

2లో

# ఎఇ ఇంటిలో.. ఏసిబి దాడులు..!



**- రూ.2.52 కోట్లు ఆదాయానికి మించిన అస్తులు.. మూడు చోట్ల ఏకకాలంలో దాడులు**
**- మరికొన్ని చోట్ల అస్తులు గుర్తింపు...: ఎసిబి డిఎస్పీ శివ నారాయణస్వామి**



**నంద్యాల, డిసెంబరు 21, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాల్లో ఎస్ఆర్బిసి ఎఇగా పనిచేస్తున్న మానేపాటి చంద్రదు ఇంటిపై ఎసిబి దాడులు శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం దాక నిర్వహించినట్లు ఎసిబి డిఎస్పీ శివ నారాయణస్వామి తెలిపారు. వివరాల మేరకు ఆదాయానికి మించిన అస్తులు ఉన్నాయన్న సమాచారం మేరకు ఏకకాలంలో నంద్యాల, కోవెలకుంట్ల, మరికొన్ని గ్రామాల్లో తమ్ముళ్ళు, బంధువుల ఇళ్లల్లో దాడులు చేపట్టారు. దాడుల్లో అనేక అక్రమాస్తులున్నట్లు గుర్తించారు. ఈదాడుల్లో ప్రస్తుతానికి సుమారు రూ.2.52 కోట్లు ఉన్నట్లు అంచనా వేశారు. ఇంకా కొన్ని గుర్తించాల్సి ఉందని ఈ దాడులు రాత్రివరకు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఎఇ చంద్రుడుపై ఎసిబి దాడుల్లో అక్రమ అస్తుల గుట్టు ఒక్కొ క్కటిగా బయటపడు తున్నా యి. ఇళ్ళతో పాటు 10 ఎకరాల పొలం, ఇంటి స్థలాలు, రూ.8 లక్షల విలువగల ప్రామిసరీ నోట్లు, బంగారు అధిక సంఖ్యలో లభించింది. బంగారును లెక్కపెట్టడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. లెక్కలే నంత బంగారు ఉందన్న అరోపణలు వినిపి స్తున్నాయి. మాలేపాటి చంద్రదు గతంలో తెలుగుగంగ ఎఇగా పనిచేశారు. ఆ సమయం నుంచే అతనిపై అనేక అవినీతి అరోపణలు రావడం తో ఏసిబి ప్రత్యేక దృష్టి సారించింది. అద నంగా ఆదాయినికి మించిన అ క్రమాస్తులు ఉన్నాయని సమాచారంతోనే ఈ దాడులు నిర్వహించారు. బంధువుల ఇళ్ళతో పాటు స్నేహితుల ఇళ్ళలో కూడ ఈదాడులు చేప ట్టారు. బ్యాంకుల్లో లాకర్లు ఉన్నట్లు గుర్తించి నట్లు సమాచారం. ఆ లాకర్లను కూడ తెరిచేందుకు ఏసిబి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇంటి లోని అణువణువును అధికారులు తనిఖీలు చేపట్టారు. ఏసిబి దాడులు ఏకకాలంలో నంద్యాల, సొంత గ్రామమైన కోవెలకుంట్ల తో పాటు తదితర ప్రాంతాల్లో దాడులు నిర్వ హించారు. దాడుల్లో సిఐలు శ్రీనాథ్ రెడ్డి, కృష్ణయ్య, తేజేశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తృటిలో తప్పిన.. పెను ప్రమాదం..!

**- హాల్విలో నాడు-నేడు పనులు చేస్తుండగా పడిపోయిన బిల్డింగ్**
**- ఆరుగురి విద్యార్థులకు గాయాలు.. ఆస్పత్రికి తరలింపు**
**- బాధితులను పరామర్శించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు ఉలిగయ్య**



**కౌతాళం, డిశంబర్23,ప్రభాతవార్త :** మండలంలోని హాల్వి గ్రాంలోని ఎస్‌డబ్ల్యూ పాఠశాలలో పెను ప్రమాదం తప్పింది. శుక్రవారాం చోటు చేసుకున్న సంఘటనలో విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే... నాడు-నేడు కింద అదనపు గదుల పనులు చేపట్టారు. పాతతర గతి గదులను తొలగించడానికి జేసీబీ తో పనులు చేపట్టారు. పాఠశాల పైకప్పు ఒక్కసారిగా తరగతి గది గోడపై పడడంతో గోడ కూఇంది. విద్యార్థులు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది.అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు.పిల్లలకు ప్రమాదం జరిగి ఉంటే ఎవరు బాధ్యులని ప్రజలు, విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

**- బాధితా విద్యార్థి కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి శ్రీనివాసరెడ్డి**

మండలంలోని హాల్వి గ్రామంలో నాడు-నేడు పనులు చేస్తుండగా స్కూల్ బిల్డింగ్ పడిపోవడంతో స్కూల్ పిల్లలకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస రెడ్డి, సీనియర్ నాయకులు ఉలిగయ్య హాల్వి గ్రామానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పాఠశాలను పరిశీలించి గాయాలు అయిన పిల్లలను ఆదుకోవాలని, నాడు-నేడు పనులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అధికారుల నిర్లక్ష్యం తోనే ఇలా జరిగిందని ఆరోపించారు. పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతుజిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, లంకే గోవిందు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, హాల్వి మల్లప్పగౌడ్, ఉసేని, శివప్ప గౌడ్, నరసింహులు, టీయస్‌ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు రామచంద్రనాయుడు, ఐటీడీపీ అధ్యక్షులు సల్మాన్‌రాజు, భూంపల్లి నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.



## జడుసుకోవద్దు..
# జర జాగ్రత్తగా ఉంటే సరి..!

**- కరోనా కొత్త వెరియంట్‌పై సరికొత్త అపోహలు**

**కర్నూలు బ్యూరో,డిసెంబరు 23,ప్రభాతవార్త**

కలికాలంలో కరోనా కాలం యావత్తు మానవాళికి పెద్ద గండంగా పరిణమించింది. రెండేళ్ల క్రితం కరోనా విశ్వ మానవాళిని కకావికాలం చేసిన విషాద చాయలు ఇంకా మెదడులో మెదలుతూనే ఉన్నాయి. ఇప్పుడు చైనాలో మళ్లీ కరోనా విజృంభణ అందరిలో ఆందోళన కలిగిస్తుంది. అయితే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నంత భయానాక పరిస్థితి అయితే లేదని కానీ ప్రతిఒక్కరు మాస్క్ తప్పనిసరిగా ఉపయోగించాలని కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. జనం గుమిగూడే ప్రాంతాల్లో ప్రతిఒక్కరు తగు జాగ్రత్తవహిస్తూ మాస్క్ ధరించాలని హెచ్చరిస్తుంది. ప్రస్తుతం బిఎఫ్-,ఎక్స్ఎక్స్‌బి వెరియంట్‌పై వాట్సప్‌లలో స్ప్రెడ్ అవుతున్న మెసేజ్‌లు ఫేక్ మెసేజ్‌లే అని నిర్ధారించింది.

## జనసేనాని స్ఫూర్తితో..
# రైతులకు రూ.5వేలు చొప్పున ఆర్థికసాయం..!

**- జనసేన ఇంచార్జ్ మల్లప్ప**



**ఆదోని,డిసెంబరు 23,ప్రభాతవార్త**

రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆదోని జనసేన పార్టీ తరుపున జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో 7మంది రైతులకు రూ.5వేలు చొప్పున ఆదోని జనసైనికులతో ఆర్థిక సహాయం అందచేశామని జనసేన ఇంచార్జ్ మల్లప్ప తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లప్ప మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలంలోని కొంత మంది పేద రైతులకు దేశానికి రైతు సేవను గుర్తించి వారిని అభినందిస్తూ వారు చేస్తున్న సేవకు శాలువా, పూలమాలతో సత్కరించి రూ.5వేలు రైతులకు ఆర్థిక సహాయం అందచేయడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సారి 60సం॥లు నిండిన ప్రతి రైతుకు రైతు పెన్షన్ రూ.5వేలు ఇవ్వడం జరుగుతుందని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచడం జరిగిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతే రాజు అని చెబుతూ రైతుల యొక్క కష్టనష్టాలు గుర్తించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ విత్తనాలు,మందులతో రైతు నష్టపోతున్నా రైతులను ఆదుకోవడంలో పాలక వర్గం పూర్తిగా విఫలమైందన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అలాంటి వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏ కంపెనీ అయితే కల్తీ విత్తనాలు,మందులు అమ్మగలిగిందో ఆ కంపెనీల లైసెన్సును పూర్తిగా రద్దు చేస్తూ నష్టపోయిన రైతాంగానికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అంచనా వేసి పరిహారం అందిస్తామన్నారు. చాలా గ్రామాల్లో రైతులు వారి బిడ్డలకు భూమిని లేదా కొనుగోలు చేసిన భూములను రెవెన్యూ రికార్డు ఆన్‌లైన్ ద్వారా పాస్‌పుస్తకాలను పొందడానికి నానా అవస్థలు పడుతున్నటువంటి పరిస్థితులు ఉన్నాయని ముడుపులు చెల్లిస్తే కానీ పాస్‌పుస్తకాలు చేతికి రావడం లేదన్నారు. జనసేన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడంతో పాటు అవసరం ఉన్న చోట ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్‌లు,ఎత్తిపోతల పథకాలు వాటి ప్రాధాన్యతను రైతుల ముందు ఉంచి పూర్తిస్థాయిలో సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మార్పు కోసం నాంది పలుకుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని ఆశీర్వదిస్తే రైతు ప్రభుత్వం ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పులి రాజు,ఖైసర్ భాష,రామకృష్ణ, వెంకటేష్,మాంతేష్,విజయ్,తిమ్మప్ప,అయ్యప్ప, మేఘనాథ, మహేంద్ర,వీరేష్, భీమన్న,లోకేష్,రాజశేఖర్,వల్లి భాష, సత్య,ఉరుకుంద పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా అభివృద్ధి,సంక్షేమ ఫథకాలు..!

**- భారీఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించిన వైకాపా నాయకులు**
**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం**



**హొళగుంద,డిసెంబరు 23,ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ ఫథకాలు అందిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నహ్యాట గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రికి పెద్దహ్యాట గ్రామ అడ్‌రోడ్డు నుండి చిన్నహ్యాట వరకు మూడు గ్రామాల వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని సర్పంచ్ యేసన్,చిన్నహ్యాట వైకాపా సీనియర్ నాయకులు మల్లికార్జున,రమేష్,మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి,మండల కన్వినర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,మాజీ ఎంపిటిసి డిఎస్ భాషా,ఎంపిటిసి శివన్న, సింగిల్‌విండో చైర్మన్ వందవాగిలి మల్లికార్జున,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్పలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బందితో మంత్రి గుమ్మనూరు జయరాం సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో గ్రామ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. సచివాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం మంత్రి గ్రామంలో ఇంటింటికి నేరుగా వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ప్రజలతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,వారి ఇంటికి చేకూరుస్తున్న లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి ఇప్పటివరకు సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే వారి వివరాలు సేకరించి పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు,వాలంటరీలు,సచివాలయ సిబ్బంది ఆదేశించారు. గ్రామంలో ఎస్‌సి కాలనీలో మంత్రి పర్యటిస్తుండగా కాలనీవాసులు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే మంత్రి జయరాం స్పందించి తాగునీరు, సిసిరోడ్లు, పైప్‌లైన్‌ల కోసం రూ.20లక్షలు మంజూరు చేశారు. వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నహ్యాట గ్రామ పంచాయతీలో పెద్దహ్యాట,బిజి హళ్లి మూడు గ్రామాలకు కలిపి జలజీవన్ మిషన్ కింద నిధులు మంజూరయ్యాయన్నారు. అలాగే బిజి హళ్లి గ్రామానికి నాడు-నేడు కింద పాఠశాల పనులు పూర్తి కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం బిజి హళ్లి గ్రామంలో నాడు-నేడు కింద గుమ్మనూరు నారాయణస్వామి వైకాపా నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్తి దర్గా నిర్వాహకులు మల్లికార్జున,వందవాగిలి మేలిగిరి,పెద్దహ్యాట శేఖర్,మల్లికార్జున, బిజి హళ్లి శివ,కోగిలతోట మాజీ సర్పంచ్ వెంకటేష్,గ్రామ సచివాలయ సిబ్బంది సురేఖ,మేఘన, కళ్యాణి ,తస్లిమా, జిలాన్‌భాషా,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మనోహర్,హౌసింగ్ ఏఈ ఆదినారాయణ,ఎంపిడిఓ దాసునాయక్, పంచాయతీ కార్యదర్శి రంగస్వామి, ఆలూరు మండల కన్వినర్ వీరేష్,మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్‌నాయుడు, హొళగుంద మండల కోఆప్షన్‌మెంబర్ సాయిభేష్,హనుమప్ప,ఎల్లార్తి ఎస్‌కె గిరి,సర్పంచ్‌లు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అప్పులబాధతో..
# యువరైతు ఆత్మహత్య

**వెల్దుర్తి,డిసెంబర్23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామానికి చెందిన యువరైతు నేశ బాలస్వామి(35) గురువారం రాత్రి పురుగుల మందు సేవించి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల మేరకు గ్రామంలోని హైస్కూల్ ప్రక్కన గల తనకున్న 3 ఎకరాలు,మరో 1 ఎకరా కౌలు భూమిలో ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాగుచేశాడు.6 సంవత్సరాలుగా తన పొలంలో వేసిన బోర్లు, వ్యవసాయానికి తెచ్చిన పెట్టుబడులు, కుటుంబ జీవనానికి రూ.7లక్షల రుపాయల దాకా అప్పులు చేశాడు.ఇటీవల కురిసిన వానలకు సైతం నష్టపోయాడు.దీంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు సేవించి అపస్మారకస్థితికి చేరుకోగా కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కోలుకోలేక మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతునికి భార్య శ్రీదేవి,ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు.ఆ రైతు భార్య ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.ఈ విషయం తెలుసుకున్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబానికి ఆదుకునేలా కృషి చేస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు.

# హై మాస్ లైట్లు ఏర్పాటు చేయండి - జిల్లా కలెక్టర్

**: నేషనల్ హైవేలలో ప్రమాదాల నివారణపై సమీక్ష**




**కర్నూలు, డిసెంబరు, 23, భ్రాతవార్త :** నేషనల్ హైవేలపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో హై మాస్ లైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే లు 40, 44 లో సంతోష్ నగర్, న న్నూరు టోల్ ప్లాజా, టీవీ9 కాలనీ తదితర ప్రాంతాల్లో హై మాస్ లైట్ల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. నిబంధనల ప్రకారం హై మాస్ లైట్ల ఏర్పాటు కు వీలు లేదని అధికారులు తెలిపారు.. రోడ్ సేఫ్టీ కమిటీ లో నిర్ణయం తీసుకున్నట్లు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు.. సి.క్యాంప్, కలెక్టరేట్, బళ్లారి చౌరస్తా తదితర ముఖ్యమైన ప్రాంతాల్లో బస్ బే, బస్ స్టాప్ ల ఏర్పాటుకు పోలీస్, ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులు జాయింట్ సర్వే చేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు . నగరంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంలో ఎందుకు ఆలస్యం అవుతుందని, కలెక్టర్ మునిసిపల్ అధికారులను ప్రశ్నించారు.. వెరిఫికేషన్ జరుగుతోందని అధికారులు సమాధానం ఇచ్చారు..వారం లోపు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు...నంద్యాల చెక్పోస్ట్,, మద్దూరు నగర్, బళ్లారి చౌరస్తా ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ, రాజ్ విహార్,కలెక్టరేట్ సర్కిల్స్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్, ఆర్ అండ్ బీ, ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. ఎల్లమ్మ గుడి వద్ద జన సమ్మర్థం తగ్గించేందుకు వీలుగా డీపీఆర్‌ను సిద్ధం చేసి సమర్పించినట్లు ఎస్ఈ పీఆర్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, నేషనల్ హైవే ల మీద అవసరం లేని స్పీడ్ బ్రేకర్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు..వాహనాల్లో వెనుక సీట్లో ఉన్న వారు ఖచ్చితంగా సీట్ బెల్ట్ ధరించేలా అవగాహన కల్పించి, చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. గోల్డెన్ అవర్ లో ప్రాణాలు కాపాడేందుకు ఐరాడ్ యాప్ కు అన్ని ఆస్పత్రులను అనుసంధానం చేయాలని కలెక్టర్ ఆదేశించారు..రక్తనిధి కేంద్రాలను కూడా ఐరాడ్ కు అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ రామ గిడ్డయ్యను ఆదేశించారు.ఈ సమావేశంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్, ట్రాఫిక్ సిబ్బంది, నేషనల్ హైవే కర్నూలు, అనంతపురం జిల్లాలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏ తల్లి కన్నబిడ్డో..!

**నందికొట్కూరు,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** ఏ తల్లి కన్నబిడ్డో ఇంకా శరీరంపై రక్తం మరకలు ఆరక ముందే కె.జి.రోడ్డుకు దగ్గరలో ఉన్న స్మశానం సమీపంలో మృతి చెంది ఉన్న మగశిశువు పడివుంది. శుక్రవారం ఉదయం అటుగా వెళుతున్న వారికి మృతి చెంది వున్న శిశువు పడివుండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అంధించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి అనంతరం మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో శవాన్ని పూడ్చిపెట్టారు.

## కేసి కెనాల్‌లో..
# భార్యభర్తలు గల్లంతు

**- జూటూరు గ్రామం వద్ద విషాదం**

**పాములపాడు రూరల్,డిసెంబరు23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని జూటూరు గ్రామసమీపంలోని కేసికెనాల్‌లో శుక్రవారం భార్యభర్తల గల్లంతైన సంఘంటన చోటుచేసుకోంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కోవేలకుంటట్ల మండలం బిజినవేముల గ్రామానికి చెందిన నరసింహాచారి(30) అనే వ్యక్తికి నందికొట్కూరు పట్టణానికి చెందిన సుమిత్ర(27)తో 10సంవత్సరాల క్రితం వివాహం అయింది.కొంత కాలంగా సుమిత్ర అనారోగ్యంతో బాధపడుతుండడంతో దైవదర్శనం నిమిత్తం జూపాడు బంగ్లా మండలం సిద్ధేశ్వరం వద్ద వెలసిన ఎల్లమ్మగుడి వద్దకు భార్యభర్తలు ఇరువురు పూజలు నిర్వహించి ఇంటికి తిరుగుప్రయాణం అయ్యారు. మార్గ మధ్యమంలో జూటూరు గ్రామంలోని కేసి కెనాల్‌వద్ద భార్యభర్తలు ఇరువురు స్నానం చేసి దుస్తులు మార్చుకుంటుండగా ప్రమాదవశాత్తు మెట్ల మీద నుంచి జజారీ పడి కేసికెనాల్‌లో గల్లంతయ్యారు.విషయం తెలుసుకొన్న మృతువుల బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చి గాలింపుచర్యలు చేపట్టారు.



# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు గాయాలు

### - స్పీడుబ్రేకర్ వల్లే ప్రమాదం జరిగిందంటున్న గ్రామస్తులు



**పత్తికొండ,డిసెంబరు 23,ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో రాతన గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు గాయాలపాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఏవిధమైన మలుపులు లేకున్నా ఆర్అండ్‌బి అధికారులు స్పీడుబ్రేకర్లు వేయడం జరిగింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని స్థానికులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. గుత్తి బైపాస్ రోడ్డు నందు అనవసరంగా స్పీడు బ్రేకర్లు వేయడం వల్లప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. హైవేలో ఎక్కడ కూడా స్పీడ్‌బ్రేకర్లు వేయకూడదని రూల్స్. అయితే రూల్స్‌కు విరుద్ధంగా స్పీడ్‌బ్రేకర్లు వేయడంతో రాత్రి సమయంలో కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ స్పీడు బ్రేకర్లు ఎందుకు వేశారని పలుమార్లు పత్రికల్లో ప్రచురితమైనా అధికారులు స్పందించకపోవడం భాదాకరమని అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా గాయపడిన యువకులను ఆసుపత్రికి తరలించారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు గాయపడ్డ యువకులను పరామర్శించారు.

## కమశిక్షణకు మారు పేరు ఏ.బి.వీ.పి.. : టీజీ వెంకటేష్

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎమ్మెల్యేగా ,మంత్రిగా,రాజ్యసభ సభ్యులుగా తాను ఎన్నో పదవులను నిర్వహించానని, నిరంతరం ప్రజలకు సేవ చేశానని చెప్పారు. ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా రాష్ట్రానికి అవసరమైన ప్రాజెక్టుల మంజూరులో కృషి చేశానని వివరించారు. దేశానికి సంబంధించిన అనేక కీలక బిల్లులను ఆమోదింప చేసేందుకు రాజ్యసభలో బలం పెరిగేందుకు వీలుగా బిజెపిలోకి రావాలన్న ప్రధానమంత్రి, హోంమంత్రిల పిలుపుమేరకు తాను బిజెపిలో చేరి పలు కీలక బిల్లుల ఆమోదంలో పాత్ర పోషించినందుకు ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు తమకు ఉద్యోగ అవకాశాలు ఉన్న కోర్సులను మాత్రమే ఎంచుకొని ఉద్యోగం పొంది జీవితంలో స్థిరపడాలని కోరారు. ముఖ్యంగా సాంప్రదాయ కోర్సుల కంటే టెక్నికల్ కోర్సులను తీసుకోవడం వల్ల త్వరగా ఉద్యోగాలను పొందేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ సాఫ్ట్వేర్ కోర్సుల వైపు పరుగులు తీస్తున్నారని, అలా కాకుండా ఉద్యోగ అవకాశాలు త్వరగా వచ్చే కోర్సులను ఎంచుకోవాలన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీకాంత్ బొల్ల తదితరులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ చేస్తున్న పోరాటాన్ని అభినందించారు. విద్యార్థులు చదువుతూనే విద్యారంగ సమస్యలపై పోరాటం కొనసాగించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మన దేశంలో 55% యువత ఉన్నారని, రానున్న పది సంవత్సరాల్లో ప్రపంచంలోని అన్ని దేశాలు వృద్ధాప్యంలోకి వచ్చినా, మన దేశంలో మాత్రం యువత కనిపిస్తుందని చెప్పారు .అలాంటి యువత తను దేశానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాయలసీమ అంటే రాళ్ల సీమ అంటారని, కానీ రాయలసీమలో మంచి మనసు, సేవ చేసే గుణం ఉన్న టీ.జీ . వెంకటేష్ లాంటి రత్నాలు ఉన్నారని అభినందించారు.ఆయనను స్పూర్తిగా తీ సుకుని ముందుకు సాగాలని కోరారు.

## ఏపీ మోడల్ స్కూల్ నందు ఇంధన పొదుపు దినోత్సవం

**బనగానపల్లెరూరల్,డిసెంబర్23,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ సమీపంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ రామలక్ష్మి ఆధ్వర్యంలో ఇంధన పొదుపు దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వాడుకలో ఉన్న 4,5 నక్షత్రాల రేటింగ్ గల ఎలక్ట్రానిక్ పరికరాలు తక్కువ విద్యుత్‌తో ఎక్కువ సామర్థ్యం విద్యుత్ అందిస్తున్నాయని తెలిపారు.అనవసర సమయాలలో విద్యుత్ పూర్తిగా ఆర్పివేయాలని సూచించారు.విద్యుత్ ఉత్పత్తి చేయడంలో మూల పదార్థాలైన బొగ్గు,పెట్రోల్,డీజిల్ ఎంతో విలువైనవని వాటిని ఒక్కసారి వాడితే తిరిగి పునరుత్పత్తి చేయడం సాధ్యంకాదన్నారు.అందుకే సాధ్యమైనంతవరకు సౌరశక్తి,వాయుశక్తి,జలశక్తిని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. విద్యుత్ ఆదా పై వివిధ పద్ధతులను విద్యార్థులకు స్కిట్ల రూపంలో వివరించారు.ఈ సందర్భంగా ఏఈ శ్రీనివాసులును పాఠశాల సిబ్బ ంది సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## నలకదొడ్డిలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

**పత్తికొండ,డిసెంబరు 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో శుక్రవారం టిడిపి నాయకులు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాజీ సర్పంచ్ బత్తిన లోకనాథ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధిలు మాట్లాడుతూ అరాచక పాలన ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారన్నారు. 2024లో వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నలకదొడ్డి తెదేపా నాయకులు రంగన్న, దశరథ లక్ష్మన్న,మహేశ్వర,రామచంద్ర,హరివర్ధన్ తదితరులున్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెన్షన్

**నంద్యాల విద్య, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో మంత్రాలయం మండలంలో బూదూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న వై శ్రీనివాసులును ఉమ్మడి జిల్లాల విద్యాశాఖాధికారి డా.వి రంగారెడ్డి శుక్రవారం సస్పెన్షన్ చేస్తు ఉత్తర్వుఉ ఆర్‌సినం.9130/బి2/2022 మేరకు జారీచేశారు. పాఠశాలలో బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు దేహశుద్ది చేశారని వచ్చిన కథనాల మేరక మండల విద్యాశాఖాధికారి ఇచ్చిన నివేదిక మేరకు ఈనిర్ణయం తీసుకున్నారు. మండలంలోని త్రీమెన్ కమిటీ ఇచ్చిన నివేదిక అధారంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీచేశారు. సస్పెన్షన్ ఉత్తర్వులు ఎపీ కాండెక్టు రూల్స్ 1964, ఎపీ సిఎస్ (సిసిఎ) రూల్స్ 1991 మేరకు ఈనిర్ణయం తీసుకున్నట్లుతెలిపారు. సస్పెన్షన్ అయిన ఉపాధ్యాయుడు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మేరకు త్రీమెన్ కమిటీ ఇచ్చిన నివేదిక అధారంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు.

## బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ సస్పెండ్

### - తక్షణ చర్యలు తీసుకున్న విద్యాశాఖ అధికారులు

**మంత్రాలయం,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బూదూరు గ్రామ ఎంపియుపి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ శ్రీనివాసులను జిల్లా విద్యాశాఖాధికారులు విధుల నుండి సస్పెండ్ చేసినట్లు మండల విద్యాధికారి మొయినుద్దీన్ శుక్రవారం విలేకరులకు తెలిపారు.గత రెండు రోజుల క్రితం ఉపాధ్యాయుడికి దేహశుద్ధి అనే శీర్షిక ప్రభాతవార్తలో ప్రచురితమైన సంగతి పాఠకులకు తెలిసిందే.విచారణ చేపట్టిన మండల త్రిసభ్య కమిటీ సభ్యులైన మొయినుద్దీన్,వగరూరు హెచ్ఎం రాజశేఖర్,సూగూరు హెచ్ఎం హరికృష్ణలు పూర్తి వివరాలు సేకరించి నివేదిక తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు నివేదించారు. టీచర్ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు తేలింది.నివేదిక అందుకున్న జిల్లా విద్యాశాఖాధికారి ఈ టీచర్‌పై సస్పెన్షన్ వేటు వేసినట్లు పేర్కొన్నారు.

## ఎన్‌సిఆర్‌టి పుస్తకాల అమలుపై అభిప్రాయాలు సేకరించిన డిఇఓ

**కర్నూలు విద్య, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సిబిఎస్‌ఇ సిలబస్‌ను అన్ని పాఠశాలల్లో అమలుచేస్తున్న దృష్ట్యా ఎన్‌సిఆర్‌టి పుస్తకాల విషయంపై శుక్రవారం డిఇఓ కార్యాలయంలో డిఇఓ రంగారెడ్డి అధ్వర్యంలో చర్చాగోష్టి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 నుంచి 7 తరగతుల వరకు గణితం, ఇంగ్లీషు సబ్జెక్టులకు సంబంధించి ఎన్‌సిఆర్‌టి పుస్తకాలు అమలుచేస్తే ఎలా ఉంటుందని చర్చించారు. ఇందులో అన్ని ఉపాధ్యాయ సంఘాలు డైట్ కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్స్, ఎంఇఓలు, ఉప విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు. విద్యార్థుల యొక్కస్థాయిని పెంచి అమలుచేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. మార్పు సహజమనం సిబిఎస్‌సి పుస్తకాలను ఆహ్వానించాలని తెలిపారు. మొత్తంపై భిన్నాభిప్రాయాలువచ్చినప్పటికి అన్ని వసతులు కల్పించి సిబిఎస్‌సి పుస్తకాలను అమలుచేస్తే విద్యాప్రమాణాలు పెంచవచ్చని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.

## బావికి పొజిషన్ సర్టిఫికేట్ ఇచ్చిన అధికారులు

### - ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

**మద్దికెర,డిసెంబరు 23,ప్రభాతవార్త :** మండలంలోని ఎం అగ్రహారం గ్రామంలో ఈశ్వర దేవాలయం నందు బావికి అధికారులు పొజిషన్ సర్టిఫికేట్ ఇవ్వడం దారుణమని గ్రామస్తులు అన్నారు. శుక్రవారం కుక్కల సీతారంరెడ్డి తండ్రి మల్లారెడ్డి ఆ స్థలాన్ని ఆక్రమించుకుని పొజిషన్ సర్టిఫికేట్ చేయించుకుని ఆ స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని గ్రామస్తులు ఎమ్మెల్యే శ్రీదేవికి ఫిర్యాదు చేయడం జరిగింది.

## తెలుగు రచయితల సభలో ప్రతిభ చాటిన నంద్యాల కవులు

**నంద్యాల విద్య, డిసెంబరు 21, ప్రభాతవార్త:** సాహిత్య సృష్టిలో బాష ప్రధాన పాత్ర వహిస్తుందని రచయిత బాష ద్వారా తన భావాలను అలోచనలను, ఆదర్శాలను లోకానికి పంచి నేటి కవులు, రచయితలు కోరుకుంటున్నారని మాజీ ఉప సభాపతి, తెలుగు బాష పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మండలి బుద్ద ప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడలోని సిద్దార్థ కళాశాలలో శుక్రవారం ప్రారంభమైన ఐదవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో నంద్యాల కవులు ప్రతిభచాటారు. భాషా సాహితీ కార్యక్రమాల్లో పాలల్గొన్న వీరికి ఘన సన్మానం లభించింది. కవి సమ్మేళనంలో తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాసరెడ్డి, కవి నీలకంఠమాచారి, తెలుగుబాష వైభవాన్ని తమ కవితల ద్వారా చాటారు. నరేంద్ర, కొప్పుల ప్రసాద్, మహబూబ్ బాష, శేషఫణి వివిధ సామాజిక సమస్యలపై తమ గళాన్ని వినిపించారు. వీరందరిని అభినందించి జ్ఞాపికలు, ప్రశంసపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా రచయితలు తమ రచనలను సామాజిక ప్రయోజనాలకు ఉయోగించాలన్నారు. రచయితలు తమ బాషల ద్వారా నేటి తరంలో వారికి అర్థమయ్యే విధంగా సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తు బాషవైభవానికి కృషిచేయాలని కోరారు. బాషను కోల్పోతే భావాలను పంచే పరిస్థితి లేకుండా పోతుందన్నారు. తెలుగు రచయితీ సభల్లో పాల్గొన్న నంద్యాల కవులను మాతృబాష పరిరక్షణ సమతి అధ్యక్షులు డా.దివి హైగ్రీవాచారి, సాహితీస్రవంతి అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, డా.రవీంద్రనాథ్ తదితరులు అభినందించారు.

## అధికారంలోకి రాకముందు మద్యనిషేధం వచ్చాక వీధికో బార్

**బేతంచెర్ల,డిసెంబర్23,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాకముందు మద్యనిషేధం చేస్తామని చెప్పి ఇప్పుడు వీధికో బార్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమైందని టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య అన్నారు.మండల పరిధిలో గూటుపల్లెలో శుక్రవారం ఇదేం ఖర్మ మనరా ష్ట్రానికి కార్యక్రమాన్ని స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా యల్ల నాగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్యనిషేధాన్ని అంచెలంచెలుగా అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి తరువాత పట్టణాల నుండి గ్రామాలు,వీధుల వరకు అంచెలంచెలుగా మద్యం బార్‌లను ప్రారంభిస్తుందని యల్ల నాగయ్య అన్నారు.వీధికో వీధిలైట్ లేకున్నా మద్యం షాపు మాత్రం రాబోవు రోజుల్లో ఖచ్చితంగా ఉంటుందని ఆయన అన్నారు.వీటన్నింటిని గుర్తించి రాబోవు సాధారణ ఎన్నికల్లో వైసీపీకి బుద్ది చెప్పి టీడీపీకి పట్టం కట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు,మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్,బుగ్గానిపల్లె రమేష్,ఫయాజ్,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి లొద్ద శేఖర్,తిమ్మారెడ్డి,శ్రీనివాసులు, గోపాల్,జయరాముడు,మురళీ,మద్దిలేటిస్వామి,రాముడు,శ్రీను,నాగేశ్వరావు,మణికాంత్,శ్రీరాములు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు విద్య, డిసెంబరు 21, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువు గాలికివదిలేసి ఫీజులే వసూలు ధ్యేయంగా పనిచేస్తున్న మాంటిస్సోరి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ అద్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాముడు గౌడ్ మాట్లాడుతూ సభలు, సమావేశాలు విద్యాసంస్థలలో సెలవురోజుల్లో నిర్వహించకుండా విద్యార్థులకు ప్రత్యేకంగా సెలవులు ప్రకటించి సభలు సమావేశాలు నిర్వహించడం సబబుకాదన్నారు. సెలవురోజుల్లో సభలు నిర్వహిస్తే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించకుండా పాఠశాల యాజమాన్యం సెలవులు ప్రకటించి సభలకు అనుమతి ఇవ్వడం సమంజసం కాదని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు, కార్యదర్శులు బి వెంకటేష్, మునిస్వామి, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**బేతంచెర్ల,డిసెంబర్23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రహిమాన్‌పురం గ్రామానికి చెందిన రామాంజనేయులరెడ్డి (44)అనే వ్యక్తి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు.వివరాల మేరకు రామాంజనేయులరెడ్డి ద్విచక్రవాహనం పై ఈనెల 22వ తేదిన డోన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ఆర్ కొత్తపల్లె వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.దీంతో తీవ్ర గాయాలైన రామాంజనేయులరెడ్డిని చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా కోలుకోలేక మృతి చెందారు.మృతునికి భార్య అనురాధతోపాటు నలుగురు కుమార్తెలు ఉన్నారు.గ్రామంలో అందరితో కలిసిమెలిసి తిరిగే రామాంజనేయులరెడ్డి మృతి చెందడం ఆడపిల్లలు గల కుటుంబానికి కుటుంబ పెద్దను కోల్పోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జూడీషియల్ అకాడమి ఏమైంది

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న వైసీపీ రాయలసీమ కుహ మేధావులు ఇటీవల జిఓనం.152ను 19-10-2022న విడుదల చేసింది. కర్నూలులో జూడీషియల్ అకాడమిని ఏర్పాటు చేసేందుకు అయితే జూడీషియల్ అకాడమిని రాష్ట్ర ప్రభుత్వం మంగళగిరికి మారుస్తు సీక్రెట్ జిఓను 24-10-2022న విడుదల చేసింది. జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నానని గొప్పలు చెప్పుకుంటు పేదవారికి ఇస్తున్న ప్రభుత్వ పథకాలు, 6 సూత్రాలను పెట్టి ప్రజలను పథకాలకు దూరం చేశారని ఇటీవల తన పుట్టినరోజు సందర్భంగా 5 నుంచి 6 లక్షల మంది లబ్దిదారులను తొలగించారని ఇది జగన్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమమా అని రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి నిలదీశారు. కార్యక్రమంలో కోడుమూరు ఇన్‌చార్జీ అకేపోగు ప్రభాకర్‌లు మాట్లాడారు.ఈకార్యక్రమంలో నంద్యాల నాగేంద్రుమార్, సోమిశెట్టి నవీన్, పి హనుమంతరావు చౌదరి, కె చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్‌కు ముస్తాబైన చర్చిలు

**ఆలూరు,డిసెంబరు 23,ప్రభాతవార్త :** ఈ నెల 25న జరుగనున్న క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆలూరు మండల పరిధిలోని మొలగవల్లి కొట్టాలు,ముద్దనగేరి,హత్తిబెళగల్,ఆలూరు,కురువల్లి తదితర గ్రామాల్లో చర్చిలను ముస్తాబు చేశారు. పండుగ సందర్భంగా విద్యుత్ దీపాలతో చర్చిలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. శనివారం రాత్రి నుంచే చర్చిలలో ప్రార్థనలు జరుగనున్నాయి.

## క్రిస్మస్ సంధర్బంగా వృద్దులకు టిడిపి చీరల పంపిణి

**నందికొట్కూరు,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** పట్టణంలోని ఏబియం పాలెంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు నిమ్మకాయల రాజు ఆధ్వర్యంలో వృద్దులకు చీరలు పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు క్రిస్మస్, సంక్రాంతి, రంజాన్ పండుగలకు అందరు సంతోషంగా చేసుకోవాలని నారా చంద్రబాబునాయుడు కానుకలు ఇచ్చేవారని ఆయన తెలిపారు. అందులో బాగంగా వృద్దులకు చీరలు ఇవ్వడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకీల్‌అహ్మద్, జిల్లా తెలుగుయువత ఉపాధ్యాక్షులు మద్దిలేటి, ఐటిడిపి అధ్యక్షులు ముర్తుజావలి, బీసి సెల్ నాయకులు వేణుగోపాల్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్, శాంతరాజు, రసూల్‌ఖాన్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడిని జయించే ఔషధం యోగా -చైర్మన్

**నందికొట్కూరు,డిషెంబర్ 23,ప్రభాతవార్త:** మనిషిలోని మానసిక ఒత్తిడిని జయించేందుకు యోగా ఒక ఔషధంలా పని చేస్తుందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్తానిక బసిరెడ్డి జూనియర్ కళాశాల నందు నంద్యాల జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా శాప్ లీగ్స్‌ను చైర్మన్ మరియు జిల్లా స్పోర్ట్స్ అథారిటి చీఫ్ కోచ్ రాజు, రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సంధర్బంగా వక్తలు యోగా చేయడం వలన శక్తులను గురించి వివరించారు. దాదాపు 40 మంది యోగా క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ కనపరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ లీగ్స్ కో-ఆర్డీనేటర్ శ్రీమతి అంజనీస్వప్న, నంద్యాల జిల్లా శాప్ ఓ-ఆర్డీనేటర్ స్వామిదాసు రవికుమార్, కర్నూలు జిల్లా శాప్ కో-ఆర్డీనేటర్ పెరుమాళ్ళ శ్రీనాథ్, జూడో అసోషియేసన్ సి.ఈ.ఓ.బి. శ్రీధర్, కర్నూలు జిల్లా జూడో సంఘం అధ్యక్షులు సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, శ్రీనంది కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్, శ్లోకా స్కూలు డైరెక్టర్ కవిత, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళిత న్యాయవాదిపై దాడిచేసిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోండి

### - జిల్లా ఎస్పీని కోరిన మాలమహానాడు జాతీయ అధ్యక్షులు

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణానికి చెందిన దళిత న్యాయవాది లింగమయ్యపై దాడిచేసిన పోలీస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డికి మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య కోరినట్లు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బెల్లం రాజుకుమార్ తెలిపారు. శుక్రవారం ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకువచ్చిన మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్యను ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు రాజ్‌కుమార్, దళిత న్యాయవాది లింగమయ్యలు జరిగిన సంఘటనను ఆయనకు వివరించారు. దేశంలో దళిత ప్రజలపై దళిత నాయకులపై రోజు రోజుకు దాడులు తీవ్రం కావడం బాధకరమన్నారు. ఇప్పటికైనా దళిత ప్రజలంతా ఏకతాటిపై నడిచి దళిత ప్రజల అభివృద్ధికి పోరాడాలని సూచించారు. దళిత న్యాయవాదికి న్యాయం జరగకపోతే దేశవ్యాప్తంగా దళిత సంఘాలతో కలిసి భారీ ఉద్యమం చేయడానికి వెనకాడమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ మాదవస్వామి, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## రామాలయంలో ఉత్సవమూర్తులకు అభిషేకంతో భక్తుల కిట కిట

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** పట్టణంలోని రామాలయంలో శుక్రవారం ఉత్సవ మూర్తులతో పాటు మూలవీరాట్‌కు అభిషేకం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గత 14 సంవత్సరాలుగా అత్యంత పుణ్యప్రదమైన ఈమాసం నందు సుప్రసిద్ధమైన వైష్ణవ దేవాలయం నందు విశేషంగా నిర్వహించబడు "తిరుప్పావై" దివ్య కార్యక్రమానికి సు ప్రసిద్ద పండితులు పాల్గొన్నారు. భగవత్‌సేవా సమాజ్ అధ్వర్యంలో నిర్వాహకులు సముద్రాల సూరయ్య, వంకదార మధుసూధన్‌రావు, మాఘం గురుప్రసాద్,దేవశెట్టి శ్రీనివాసులు అధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. ధనుర్మాసంలో అనునిత్యం ఆనందంగా, సంతోషంగా ఉండడానికి వేకువజామునే 4.45 గంటలకు ఉత్సవ మూర్తులకు జరిగే పంచామృత విధాన అభిషేకం, సప్తన తిరుమంజనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈమాసంతో విశేష కైంకర్యాలు లక్ష్మీతులసి పూజతో పాటు గోదాదేవి అమ్మవారికి పలు కార్యక్రమాలు, ఉంజల సేవలు నిర్వహించారు. 108 ప్రదర్శనలతో భక్తుల మనోరథములు నేరవేరు పుణ్యస్థలం భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారమై శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు

### - ఎస్ఐ రామానుజులు

**ఆలూరు,డిసెంబరు 23,ప్రభాతవార్త :** పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆలూరు ఎస్ఐ రామానుజులు అన్నారు. శుక్రవారం ఆలూరులోని ప్రభుత్వ గిరిజన బాలికల మరియు బాలుర గురుకుల ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని,విద్యార్థులకు జనసేవ స్వచ్ఛంధ సేవాసంస్థ అధ్యక్షులు విరుపాక్షి ఆద్వర్యంలో వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎస్ఐ రామానుజులు,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్‌లు మాట్లాడుతూ విద్యతోనే భవితకు నాంది అని నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే పట్టుదల,ఏకాగ్రత,ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అలాగే మూఢనమ్మకాలపై,రక్తదానంపై అవగాహన కల్పించారు. అలాగే ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు బ్లడ్‌గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించి గుర్తింపు కార్డులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన స్వచ్చంధ సంస్థ సభ్యులు శునక్,వీరేష్,మణి,ల్యాబ్ టెక్నీషియన్ నాగార్జున,పాఠశాల హెచ్ఎం జమ్మన్న,ఉపాధ్యాయులు రాజేశ్వరి,రవికుమార్,పెద్దయ్య,సుధ,ప్రశాంతి,మాదవి, సాయిప్రియ తదితరులున్నారు.

## తహాశీల్దార్ కార్యాలయంలో మిని క్రిస్మస్ వేడుకలు

**బండిఆత్మకూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండలంలోని తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ ఉమారాణి కేక్ కట్‌చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఐలు, సౌజన్య, సు ప్రియ, విఆర్వోలు, ఆదిశేషయ్య, సుంకన్న, జగదీష్, తిరుపాలు, అశోక్, రాజు, యేసుపాదం, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, గ్రామ సర్వేయర్లు, అరుణ్,రహిమాన్, శ్రావణి,కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లింగవివక్షత,బాల్యవివాహాలపై అవగాహన

**దేవనకొండ,డిసెంబరు 23,ప్రభాతవార్త :** లింగవివక్షత,బాల్యవివాహాలపై శుక్రవారం మండల మహిళా సమాఖ్య ఆద్వర్యంలో వెలుగు కార్యాలయంలో జెండర్ ముగింపు కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ గౌరీదేవి, ఏపిఎం రమేష్,వ్యవసాయాధికారి సురేష్‌బాబులు మాట్లాడుతూ ప్రతిఒక్కరు లింగవివక్షత వీడి అందరితో సమానంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరమని కావున ఎవ్వరు కూడా బాల్య వివాహాలు చేయకూడదని పేర్కొన్నారు. అలాగే ఫోక్సో చట్టం,గృహ హింస చట్టంపై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం జెండర్‌పై ప్రతిజ్ఞ నిర్వహించి వెలుగు కార్యాలయం నుండి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుమిత్ర,సిసిలు నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ

**చిప్పగిరి,డిసెంబరు 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఖాజీపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సుధీర్ ఆద్వర్యంలో జగనన్న కాలనీలో 26మంది లబ్దిదారులకు మంజూరు అయిన జగనన్న శాశ్వత ఇంటి పట్టాలను సర్పంచ్ రమాదేవి,వైసిపి కన్వినర్ గుమ్మనూరు నారాయణల చేతుల మీదుగా లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఇళ్లులేని నిరుపేద మహిళలకు ఇళ్లు కట్టించి ఇస్తున్నారన్నారు. మంత్రి జయరాం సహకారంతో ఇంటి పట్టాలు అందివ్వడం సంతోషంగా ఉందని మహిళలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రమేష్,నాగరాజు,శ్రీధర్ పాల్గొన్నారు.

## 'ముగిసిన బేస్‌బాల్ శిక్షణా తరగతులు ..'

### - క్రీడా దుస్తులు పంపిణీ చేసిన డా.కిరణ్

**కొలిమిగుండ్ల, డిసెంబరు 23, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణంలో గత 12రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి బేస్‌బాల్ క్రీడాకారుల శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈనెల 26న కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరపున ఆడనున్న క్రీడాకారులకు బేస్‌బాల్ జిల్లా అధ్యక్షులు రమణయ్య ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ప్రత్యేక క్రీడలో నైపుణ్యం, మేళుకువళ పట్ల కోచ్‌లు శిక్షణ ఇచ్చారు. ముగింపు సందర్భంగా కొలిమిగుండ్లకు చెందిన రిటైడ్ డిఎంఅండ్‌హెచ్ఓ కీ.శే డా.గుర్రన్న కుమారులు డా.కిరణ్‌కుమార్ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. క్రీడాకారులు జాతీయ పోటీల్లో రాణించి, రాష్ట్రానికి మంచిపేరు తీసుకరావాలని డా.కిరణ్‌కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్, వైవిఎస్.నారాయణరెడ్డి, డా.చంద్రశేఖర్, శిక్షకులు అబుబుకర్, హరి, జుబేర్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## వేదావతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

### - ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్

**ఆలూరు,డిసెంబరు 23,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని వేదావతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆలూరులోని ఎండి భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గానికి శాశ్వతంగా సాగు,తాగునీటి సమస్య పరిష్కారం కావాలంటే వేదావతి ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో మంజూరైన వేదావతి ప్రాజెక్టు వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చాక రీటెండర్ నిర్వహించి వ్యయాన్ని తగ్గించారన్నారు. ఏళ్లు గడుస్తున్నా ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో పురోగతి లేదన్నారు. 196గ్రామాలకు ఈ ప్రాజెక్టు ద్వారా 8టిఎంసిల నీరు అందితే ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందన్నారు. కావున వెంటనే వేదావతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని పేర్కొన్నారు.

## రైతులు 31లోగా పంట నమోదు చేసుకోవాలి

**నందికొట్కూరు,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** ఈ నెల 31లోగా ప్రతి రైతు తన పొలంలో వేసిన పంటను తప్పని సరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారిణి బి.శ్రావణి తెలిపారు. శుక్రవారం 10.బొల్లవరం గ్రామంలోని పంట పొలాలను ఏఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మండలంలో రబిలో పంట సాగు చేసిన ఏ ఒక్క రైతుని వదలకుండా రైతు భరోసా సిబ్బంది, గ్రామ వి.ఆర్.ఓ.సర్వేయర్ అజమాయిషితో పంట నమోదు చేయాలని, తమ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవచ్చునని ఏఓ తెలిపారు. పియం.కిసాన్ సంభందించి మండలంలో 73 మంది రైతులు ఈకెవైసి చేయించుకోలేదని, ఈ నెల 31లోగా ఈకెవైసి, ఆధార్ లింక్, బ్యాంక్ ఎన్‌పిసిఐ లింక్‌ను పూర్తి చేసుకోవాలని ఆమె తెలిపారు.

## వైరం మరచి కుక్క పిల్లలకు పంది పాలిచ్చి తల్లి ప్రేమ..!

**దేవనకొండ,డిసెంబరు 23,ప్రభాతవార్త :** జాతి వైరం మరిచి పంది కుక్కపిల్లలకు పాలిచ్చి తల్లి ప్రేమ ఒకటే అనడానికి ఇందుకు నిదర్శనంగా దేవనకొండలోని ఎఫ్‌ఆర్ హైస్కూల్‌లో సమీపాన పంది జాతి వైరం మరచి కుక్క పిల్లలకు పంది పాలు ఇచ్చి తల్లి ప్రేమను చూపించింది. పందులకు కుక్కలకు మధ్య వైరం సై అంటే సై అన్నట్టుగా ఉంటుంది. కానీ కుక్కపిల్లలు పాలు లేక అల్లాడుతుంటే పక్కనే ఉన్న పంది తన యొక్క జాతిని పక్కనపెట్టి తల్లి ప్రేమను చూపిస్తూ కుక్క పిల్లలకు పాలు ఇచ్చి ఆకలిని తీర్చింది. పక్కనే ఉన్న కుక్కపిల్లల తల్లి పంది కుక్కపిల్లలకు పాలివ్వడంతో సంతోషించింది. పంది కుక్కపిల్లలకు పాలివ్వడంతో జాతులలో కూడా తల్లి ప్రేమ అంత..ఇంత..అని చెప్పలేమని కాలనీవాసులు చర్చించుకున్నారు.

## అమావాస్య పూజలు

**మద్దికెర,డిసెంబరు 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయం నందు అమావాస్య సందర్భంగా శుక్రవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడు,ఆరోగ్య ప్రధాత, కొలిచే వారికి కొంగుబంగారం,సంతాన వరుదుడైన శ్రీ సుబ్రమణ్యేశ్వరుడికి అభిషేకాలు,అర్చనలు, మహామంగళారతి తదితర పూజలు చేశారు. విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు పాల్గొని స్వామికి వారికి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ నిర్వాహకులు ఎస్ విజయప్రసాద్ తెలిపారు. అలాగే కసాపురం రోడ్డు నందు వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

### - అన్యాక్రాంతమవుతున్న వక్ఫ్‌బోర్డు భూములు నిలువరించాలి




**నంద్యాల, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీలపై జరుగుతున్న దాడులను పూర్తిస్థాయిలో నిలువరించాలని ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీ విద్యార్థి యువజన సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ షేక్ రియాజ్, ముస్లీం ఫెడరేషన్ యూత్ కన్వీనర్ సుహైల్‌రాణ, ముస్లీం జేఏసి కన్వీనర్, కో-కన్వీనర్, అతావుల్లా ఖాన్, గన్నీ కరీమ్‌లు పేర్కొన్నారు. పట్టణంలోని పాత సిటిలోని గాంధీచౌక్ నందు ధర్నా, నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్బ:ంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే వ్యక్తులపై దాడులు, హత్యలుచేయడం సిగ్గు సిగ్గుగా ఉందని పేర్కొన్నారు. నరసరావు పేటలో హత్యకు గురైన షెక్ ఇబ్రహిం మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని వారి కుటుంబానికి కోటి రుపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, మృతి కేసును వెంటనే ఫాస్టుట్రాక్ కోర్టుకు బదిలీచేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేఅనుచరులు చేసిన ఈ సంఘటనపై రాష్ట్రంలో ప్రతిఒక్కరు ఖండించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వక్ఫ్‌బోర్డు భూములు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు.ముస్లిం ప్రజల మీద పదవులు తెచ్చుకున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర అధికార పార్టీనాయకులు ఏవరు ఖండించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు మహబూబ్ బాష, మైనార్టీ నాయకులు ముల్లా ఖాజా వుశేన్, కరిముల్లా, దివాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్లా, మస్తాన్‌ఖాన్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## అనాధశ్రమంలో దుప్పట్ల పంపిణీ

**బేతంచెర్ల,డిసెంబర్23,ప్రభాతవార్త:** బేతంచెర్ల నుండి నంద్యాల వెళ్లు రహదారిలని అన్నపూర్ణ చిన్న పిల్లల అనాధశ్రమంలో శుక్రవారం ఏపీ దళిత పరిరక్షణ సొసైటీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గల్లా కన్యకుమారి,ఉపాధ్యక్షురాలు నాగలక్ష్మమ్మ,రాష్ట్ర అధ్యక్షులు పాపాలగాళ్ల సుంకన్న మాదిగలు దుప్పట్లు పంపిణీ చేశారు.అనాధశరణాలయంలోని పిల్లలు చలి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొకూడదనే ఉద్దేశ్యంతో దుప్పట్లు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం తమ సొసైటీ పనిచేస్తుందని వారన్నారు.దళితుల పై దాడులు,అత్యాచారాలు జరిగితే వాటిని వెంటనే ఖండించేందుకు తమ సొసైటీ ముందుంటుందని వారన్నారు.దళితులు విద్య పట్ల అవగాహన పెంచి ఉద్యోగ,ఉపాధి కల్పించేందుకు సొసైటీ కృషి చేస్తుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లొద్ద ఎల్.నరసింహులు,బాలస్వామి,కోడేల తిరుపాల్,ఎస్.మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## నలుగురికి అన్నంపెట్టె రైతు సుభిక్షంగా ఉండేది ఏపిలోనే

**నంద్యాల విద్య, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మనదేశంలోని వ్యవసాయానికి మొదటిస్థానం ఉందని ప్రతిఒక్కరం రైతులను గౌరవించి దేశంలోని ప్రజానికి పట్టెడు అన్నం తింటున్నామంటే అది రైతు పెట్టిన బిక్ష అని ప్రతిఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాలల డైరెక్టర్ జి హేమంతరెడ్డి చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కళాశాలలో విద్యార్థులకు రైతుల యొక్క స్థితిగతులను తెలుసుకునేందుకు నాటక ప్రదర్శనలో రైతుల గొప్పతనాన్ని వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి వెన్నముక రైతు అని రైతు బాగుంటేనే రాష్ట్రాలు, దేశం బాగుటుందని పేర్కొన్నారు. నేడు పండించే రైతులు ఆరోగ్యకరమైన పంటలు పండిస్తున్నారని పేర్కొన్నారు. నేడు సేంద్రియ ఎరువుల వాడకం తగ్గిపోవడంతో ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్‌తో పండించిన ఆహారపదార్థాలు తినడంతో ప్రతిఒక్కరు రోగాల భారీన పడుతున్నారని నందిపపల్లె రైతు సాయి ఈశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రోజు రోజుకు వ్యవసాయంపై మక్కువ తగ్గిపోతుందని గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రతిరైతును ఆదుకోవాలని కోరారు. డా.ఉదయగిరి శేషఫణి, ప్రిన్సిపాల్ సుబ్బయ్యలు మాట్లాడారు. ఆది శారదాదేవి జన్మదినం కావడం కూడ ఒక ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. విద్యార్థులకు వ్యవసాయం అంటే ఏమిటో ప్రతిఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. వచ్చిన అతిధులను సన్మానించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో సామాజికతనిఖీ బహిరంగ సమావేశం

--రూ.67వేల283 రుపాయల రికవరీ,ఫెనాలిటి కింద రూ.42,500

**వెల్దుర్తి,డిసెంబర్23,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని గ్రామాల్లో 2020-21, 2021-22 రెండు ఆర్థిక సంవత్సరాల్లో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథం కింద చేపట్టిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో వెళ్లి తనిఖీలు చేపట్టిన విషయం తెలిసిందే.14,15వ రౌండ్ సామాజిక తనిఖీ రెండు సంవత్సరాల్లో దాదాపు రూ.20 కోట్ల రుపాయలు ఉపాధి పనులకై ఖర్చు చేయడం జరిగిందని డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు.ఈ పనులపై సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్‌పి వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో డిఆర్‌పిలు,సిబ్బంది గ్రామాల్లో తనిఖీలు చేసి గ్రామసభలు నిర్వహించి సేకరించిన వివరాలు వెల్లడించేందుకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో శుక్రవారం మండలస్థాయిలో సామాజిక తనిఖీ బహిరంగసభ ఏర్పాటుచేశారు.మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో 9 గ్రామపంచాయతీల్లో ఎలాంటి రికవరి జరగలేదని పిడి అన్నారు.మిగతా గ్రామపంచాయతీల్లో రూ.67,283 రుపాయల రికవరీ జరిగిందని,ఫెనాలిటి కింద రూ.42,500 వసూలు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి,అడిషనల్ పిడి సలీంబాష,ఏపిడి లక్ష్మన్న,జడ్పీ డిప్యూటీ సిఇఓ సుబ్బారెడ్డి,జిల్లా విజిలెన్స్ అధికారి సిద్దలింగమూర్తి,క్వాలిటికంట్రోల్ అధికారి భాగ్యరాజు,మండల జడ్పీటిసి సభ్యులు దాదిపోగు సుంకన్న,పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి,ఎస్ఆర్‌పి వెంకటేష్‌నాయక్,ఏపిఓలు రాజునాయక్,లక్ష్మన్న,ఇసి భరత్,డిఆర్‌పిలు,టిఏలు,ఎఫ్ఏలు,సీనియర్‌మేట్లు,ఉపాధిసిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా యువ నాయకుడి పుట్టినరోజు వేడుకలు



**గడివేముల, డిశంబర్23, ప్రభాతవార్త ;** గడివేముల మండల జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపల్‌రెడ్డి కుమారుడు, యువనాయకుడు కాటసాని శివనరసింహారెడ్డి పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం నాడు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిలకల గూడూరు చంద్రశేఖర్‌రెడ్డి, దుర్వేశి బండపల్లి రమేష్, దుర్వేసి పరమేశ్వరరెడ్డి, పెసరవాయి ఎల్లారెడ్డి, చిందుకూరు కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ బాలచిన్ని, రాజరాజేశ్వరి పాఠశాల హెచ్ఎం రామేశ్వరరావు, సంజీవరెడ్డి, పాపారాయుడు, మండలంలోని అన్ని గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సమీకరించు బోధించు పోరాడు అన్న అంబేద్కర్ మాటలతో పనిచేద్దాం

**బేతంచెర్ల,డిసెంబర్23,ప్రభాతవార్త:** టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధిగా ఎంపికైన శేషన్న(రూబెన్),జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంపికైన లొడ్డ శేఖర్‌లను శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ అనుబంధ సంఘాలు పూలమాలలు,దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల నాగరాజు,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూటం శివలు మాట్లాడుతూ రాజ్యాంగంలో అణగారిన వర్గాలకు అనేక హక్కులను కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్లుగా సమీకరించు,బోధించు,పోరాడు అనే విధంగా పనిచేసి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న వైఎస్సార్‌సీపీని ఇంటికి పంపించి టీడీపీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు.నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీల ఓట్లు దాదాపుగా 40వేలు ఉన్నాయని వాటన్నింటిని టీడీపీకి వేయించుకునే విధంగా పదవులు ప్రతిఒక్కరం కృషి చేయాలని కోరారు.రాష్ట్రంలో దళితుల పట్ల ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న అరాచకాలను ప్రతి ఇంటికి చేరేలాగా పనిచేయాలన్నారు.టీడీపీ అధికారంలోకి వస్తేనే ఎస్సీ,ఎస్టీ,బీసీల మనుగడ సాధ్యమవుతుందని ఇది ప్రతిఒక్కరు గుర్తించాలని వారు కోరారు.సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ పార్టీ తమ పెట్టిన బాధ్యతలను నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామగోపాల్,నాయకులు నాగరాజు,నంద్యాల మధు,గోరంట్ల,బీసీసెల్ పట్టణ అధ్యక్షులు టైలర్ రాముడు,ఆవుల రామకృష్ణ,సుమంత్,శ్రీపతి నాగరాజు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25న బీజేపీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**ఆదోనిటౌన్, డిశంబర్23, ప్రభాతవార్త ;** మాజీ దేశ ప్రధానమంత్రి అటల్‌బిహారి వాజ్పేయి జయంతి సందర్భంగా డిశంబర్ 25వ తేదీన వైద్యశిబిరాన్ని పట్టణంలోని కునిమోహ పాఠశల ఆవరణంలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్‌లు తెలిపారు. శుక్రవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు మహాదేవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వైద్యాధికారులు అన్నిరకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వైద్య సలహాలు, సూచనలు తెలియజేయడం జరుగుతుందన్నారు. రక్తపరీక్ష, ఈసీజీ పరీక్ష అవసరమైన వారికి నిర్వహించి మందులు అందిస్తామన్నారు. కావునా అవసరం ఉన్న ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుందుగౌడ్, విజయ్‌కుమార్, దేవేంద్ర, రామచంద్ర, వీరేష్, నాగేష , దీపక్ రాథోడ్, సంజయ్‌పాండే, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ట్యాబ్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**బనగానపల్లె,డిసెంబర్23,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని పొదుపు భవనంలో వైఎస్సార్ ప్రభుత్వం అందిస్తున్న 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ మొదటి నుంచి భవిష్యత్ అంత కూడా తరగతి స్కూళ్ల ల్లో ఉంటుందని కాని ఈ రోజు నుంచి విద్యార్థుల భవిష్యత్ అంతా ట్యాబ్‌లలో నిర్లిప్తంగా చేయబడి ఉంటుందన్నారు.గతంలో ఉపాధ్యాయులు చెప్పే విద్యాబోధనలు కొంత మంది విద్యార్థిని,విద్యార్థులకు అర్థమయ్యేదికాదని అయితే నేడు జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యార్థులు విద్యావిధానంలో నూతన మార్పులను తీసుకురావడం జరిగిందని అందులో భాగంగానే బైజ్యూస్ సంస్థతో ఒప్పందం ఏర్పరుచుకుని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించా లనే లక్ష్యంతో ట్యాబ్‌లను అందించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 20,913ట్యాబ్‌లు మంజూరైతే కేవలం బనగానపల్లె నియోజకవర్గానికి 3735ట్యాబ్‌లను అందించడం జరిగిందని



తెలిపారు. విద్యార్థులందరూ ఉన్న తమైన చదువులు చదవడానికి ఈ ట్యాబ్‌లు చాలా ఉపయోగడపడతాయని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారిణి అనురాధ,కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి,ఆల్టర్‌నేటర్ స్కూల్స్ కోఆర్డినేటర్ రఘురామిరెడ్డి,డిస్ట్రిక్ ఉర్దూ ఇన్‌చార్జ్ ఆదాం బాషా,జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ,ఎంపిడివో శివరామయ్య,బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా మండలాల ఎంఈవోలు పాల్గొన్నారు.

## హత్యకేసులో ముద్దాయి అరెస్టు



**వెల్దుర్తి,డిసెంబర్23,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని 3వ వార్డులో ఈనెల 20న ఎరుకలి సురేంద్ర(38) అతని అన్న కుమారుడు ఎరుకలి రాజేంద్ర చేతిలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే.ఈ హత్యపై మృతుని భార్య నాగలక్ష్మీ ఫిర్యాదు మేరకు సిఐ యుగంధర్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.స్థానిక సిఐ కార్యాలయంలో శుక్రవారం ఈ హత్య కేసుకు సంబంధించి ముద్దాయి రాజేంద్రను అరెస్టు చేసినట్టు సిఐ యుగంధర్ తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎరుకలి సురేంద్రను అతని అన్న కుమారుడు రాజేంద్ర గొడ్డలితో వారి ఇంటిలోనే నరికి చంపినట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మృతుని భార్య నాగలక్ష్మీ ఫిర్యాదు చేసిందన్నారు.కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామన్నారు. ముద్దాయిని రెండు టీంలుగా ఏర్పడి పట్టణ సమీపంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద పట్టుకున్నామన్నారు.ఈ హత్యకు సంబంధించి సురేంద్రకు, రాజేంద్ర వాళ్లకు చాలా రోజులుగా ప్రక్కన ఉన్న ఇంటి సమస్య ఒకటని, సురేంద్ర తన పందులను రాజేంద్ర చెల్లెలు వారికి సరిబాలుకు ఇవ్వగా వారు కోసుకొని తిన్నారన్నారు.ఆ విషయంపై వాటికి సరిపడా డబ్బులు ఇవ్వమని చాలా రోజులుగా మృతుడు గొడవ పడేవారన్నారు.ఇటీవల రాజేంద్ర చెల్లెలు గర్భవతి కావడంతో వెల్దుర్తికి తల్లితండ్రుల వద్దకు వచ్చింది.ఆ సమయంలో మృతుడు మద్యం తాగి వారి ఇంట్లోకి వెళ్లి పందులకు సరిపడా డబ్బులు ఇవ్వాలని లేకపోతే గొడ్డలితో నరికి చంపుతామని భయపెట్టగా ఆమె భయపడి వాళ్ల అన్న అయిన రాజేంద్రకు చెప్పగా అతను ఆవేశంతో అతనిని చంపాలనే ఉద్దేశ్యంతో ఇంటి దగ్గరికి వచ్చి సేరేంద్రతో గొడవ పెటుట్కొని ఎందుకు పదే పదే హింసిస్తున్నావు, భయపడెతున్నావు నిన్ను చంపితే కాని మాకు మనశ్శాంతి ఉండదని ఇంట్లో ఉన్న గొడ్డలి తీసుకొని సురేంద్ర మెడపై,గొంతుపై నరకగా తీ ప్రవక్తస్రావమై అతను అక్కడికక్కడే మరణించాడు.హత్యకు వాడిన గొడ్డలిని సీజ్‌చేశామన్నారు.ముద్దాయిని డోన్ కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేటు రిమాండ్‌కు ఆదేశించారని సిఐ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార సిద్దేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాటసాని దంపతులు

**బనగానపల్లె,డిసెంబర్23,ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన ఓంకార సిద్దేశ్వరస్వామి ఆలయాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ శైవక్షేత్రాలలో ఓంకార క్షేత్రం ఎంతో మహిమాన్వితమైందని తెలిపారు.అంతేకాకుండా నల్లమల కొండల మధ్య ప్రకృతి సౌందర్యాల మధ్య ఎంతో మహిమాన్వితమైనటువంటి వెంకటేశ్వరస్వామి ఆలయం కూడా ఉందని అదే విధంగా వెంకటేశ్వరస్వామిని కూడా దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు ఇక్కడికి రావడం జరుగుతుందన్నారు.స్వామివారి ఆలయం ఇక్కడి భక్తులను ఆకట్టుకుంటుందని వారన్నారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పురాతన ఆలయాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో దశలవారిగా పుణ్యక్షేత్రాలను అభివృద్ధి



చేయడం జరుగుతుందని చెప్పారు.నిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అలాంటి వారి కుటుంబం నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు.అలాగే రాష్ట్ర ప్రజలతోపాటు బనగానపల్లె నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు తెలిపారు.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు



ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న ధర్మారం సుబ్బారెడ్డి

**ప్యాపిలి డిసెంబరు23(ప్రభాతవార్త ):** రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అప్పుల కుప్పగా మార్చారని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డి అన్నారు. ప్యాపిలి పట్టణంలోని తొమ్మిదవ వార్డులో శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడేళ్లలో పెంచిన ధరల వల్ల దేశంలో కెల్లా అత్యధిక ధరలకు రాష్ట్ర ప్రజలు పెట్రోల్‌ను కొనుగోలు చేస్తున్నారని వాపోయారు. మద్యనిషేదం అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్ రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చివేశారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలను నిలువదోపిడి చేస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువులు, కరెంటు, ఆర్టీసి చార్జీలను పెంచడం వల్ల నేడు ఏటా ప్రతి కుటుంబంపై 25వేల రూపాయల భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మౌలిక వసతులు లేక రాష్ట్రానికి ఒక్క రూపాయి పెట్టుబడి కూడ రాని దుస్థితి ఏర్పడిందన్నారు. మూడు సంవత్సరాల వైకాపా ప్రభుత్వ పాలనలో ఇసుక ధర నాలుగు వందల శాతం పెరిగి రోజు వారి కూలీలకు ఉపాధి లేకుండ చేసిందని తెలిపారు. . ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో టిడిపిని గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రకటించారు. అనంతరం ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత ధర్మారం గౌతంరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు రామసుబ్బయ్య, గోల్ల రామ్మోహన్, ఎర్రగుంట్ల వెంకటేశ్వరరెడ్డి, చిన్న సుంకయ్య, గండికోట పెద్ద రామాంజనేయులు, ఖాజాపీరా, నాగేంద్ర, పోదోడ్డి పుల్లారెడ్డి, నారాయణ,, గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కష్టాన్ని గుర్తించాలి సమాజానికి చేస్తున్న సేవలు గౌరవించాలి

- జాతీయ రైతు దినోత్సవంలో సాగునీటి సాధన సమితి



**నంద్యాల, డిసెంబరు 21, ప్రభాతవార్త:** సమాజసేవలో రైతుల పాత్రను చిన్నప్పటి నుంచి విద్యారు ్థలు తెలుసుకునేవిధంగా పాఠ్యాంశంలో ఉండాలని దేశానికే రైతు వెన్నముక అని భావించిన మాజీ ప్రధాని చరణ్‌సింగ్ రైతాంగానికిచేసిన సేవలు మరువలేనివి అని సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల్లో విక్టోరియా రీడింగ్‌రూం అవరణలో పెట్టరైతుల సంఘం అధ్వర్యంలో కరుణామ విద్యార్థుల విద్యాసంస్థల అధ్వర్యంలో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ 120 జన్మదినం సందర ్భంగా రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. రైతాంగ అభివృద్ధి వ్యవసాయ అభివృద్ధి కోసం ఎంతో అధ్యాయనం చేసి జమీందారి చట్టం రద్దుచేయడం కౌలుదారి చట్టాన్ని అమలులోకి తేవడం వంటి కార్యక్రమాలు చేపట్టి రైతాంగానికి ఎనలేని సేవలు చేశారని పేర్కొన్నారు. నేటి ప్రభుత్వాలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి, ఆర్థికాభివృద్ధికి స్పష్టమైన విధానాలనుప్రవేశపెట్టకుండా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టుతున్నారని అరోపించారు. ఏటేటా పెరుగుతున్న డీజిల్, ఎరువులు, పురుగుమందుల ధరల పెరుగుదలను పరిగణలోకి తీసుకొని రైతులుపండించే ధాన్యానికి మద్దతు ధరలను పెంచి రైతులను ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కరుణామయ స్కూల్ అధినేత దండే దస్తగిరి, డైరెక్టరు దండే నరేష్, ఏర్వ రామచంద్రారెడ్డి, కొమ్ము శ్రీహరి, చింతల నాగకుమార్, ఓజా సుబ్బయ్య, రామ మురళీ, నాగన్న, ఆదినారాయణ, కరీమ్‌బాష, పర్వేజ్, గోవర్ధన్‌రెడ్డి, ముషారప్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిలో వెల్లివిరిసిన మత సామరస్యం

**ఆదోనిలీగల్, డిశంబర్23, ప్రభాతవార్త ;** ఆదోని పటట్టంలోని ఎస్‌కేడీ కాలనీలోని మొదటి రోడ్డులో గల అయ్యప్పస్వామి ఆలయంలో దీక్ష చేసే దీక్షాపరులకు అన్నదానం, భిక్ష, సేవా కార్యక్రమం నిర్వహించి మత సామస్యాన్ని చాటిన టీపీఎస్ హుసేన్. కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు, ఆలయ పూజారి కిరణ్‌స్వామి, హుసేన్‌ను ఆశీర్వదించారు. భారతదేశంలో ఎన్నోయేళ్లుగా ఎలాంటి బేధాలు లేకుండా హిందూ ముస్లీంలు కలసిమెలిసి ఉంటున్నారని, ప్రస్తుత క్లిష్టమైన పరిస్థితుల్ల మత సామరస్యాన్ని పెంపొం దించేవిధంగా హుసేన్‌బాషా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం హర్షించ దగ్గ విషయమని ఆలయ పజారి కిరణ్‌స్వామి పేర్కొన్నారు. మతాలు వేరైనా మనమంతా భారతీయులమని చాటి చెప్పే ఇలాంటి కార్యక్రమాల వల్ల మానవ మనుగడ మరింత ముందుకెళ్తుందని చెప్పవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిస్వామి, సత్యంస్వామి, ప్రసాద్‌స్వామి, ఆలయ పూజారి కిరణ్‌స్వామి, ఇతర అయ్యప్పభక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలు



**ఆస్పరి,డిసెంబరు 23,ప్రభాతవార్త :** నారాయణ ప్రైమ్ స్కూల్‌లో సపోజ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నరేష్ ఆచారి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో క్రిస్మస్ సెలవురోజు,ఈ పండుగను క్రైస్తవుల్లో అత్యధికులు మతపరంగానూ,క్రైస్తవేతరులు సాంస్కృతికంగానూ జరుపుకుంటాన్నారు. పశ్చిమ దేశాల్లో సెలవుల సీజన్‌లో అత్యంత ముఖ్యమైన భాగమన్నారు. క్రీస్తు ఏ నెలలో,ఏ తేదీన జన్మించాడన్న విషయం తెలియకపోయినా, 4వ శతాబ్ది మధ్యభాగం నాటికల్లా పశ్చిమ క్రైస్తవ చర్చి క్రిస్మస్‌ను డిసెంబరు 25నాటికి నిర్వహించడం సాగించింది ఇదే తేదీని తర్వాత తూర్పు క్రైస్తవం కూడా స్వీకరించింది,ప్రస్తుత కాలంలో క్రైస్తవుల్లో అత్యధికులు గ్రెగోరియన్ కేలండర్‌లోని డిసెంబరు 25న నిర్వహించుకుంటున్నారన్నారు. ఏదేమైనా కొన్ని తూర్పు క్రైస్తవ చర్చిలు పాత జూలియన్ కేలండర్ ప్రకారమే డిసెంబరు 25న అంటే ప్రస్తుత గ్రెగోరియన్ కేలండర్లలోని జనవరి 6వ తేదీన జరుపుకుంటున్నాయని తెలిపారు. ఈ తేదీ తర్వాతి రోజునే పశ్చిమ క్రైస్తవ చర్చిలు ఎపిఫనీ అనే పండుగ చేసుకుంటాయి. ఐతే ఇది డిసెంబరు 25వ తేదీపైనే అనంగీకారం కాదు,డిసెంబరు 25న ఏ క్యాలెండర్‌ని అనుసరించి నిర్ణయించాలన్న అంశంపైన తూర్పు క్రైస్తవుల్లో కొందరికి జూలియన్ క్యాలెండర్ మీదున్న మొగ్గు అన్నారు. పైపెచ్చు క్రైస్తవులు సరిగ్గా ఏ తేదీన జన్మించాడో అదే తేదీన పండుగ చేసుకోవాలన్నది క్రిస్మస్ ప్రధాన కారణం కాదని దేవుడు మానవ రూపంలో మానవ జాతి పాపాలను తొలగించడానికి భూమిపైకి వచ్చాడన్న కారణంగానే క్రిస్మస్ జరుపుకోవాలని,అదే క్రీస్మస్ పండుగకు ప్రధాన ఉద్దేశ్యంగా ఉండాలని సిద్దాంతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దీప్తి,అకడమిక్ డీన్ సతీష్‌కుమార్,ఉపాధ్యా యులు,జ్యోత్స్న,అరుణ, శ్వేత,రామ,గౌసియ, రేష్మ,నారాయణ, గంగమ్మ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెసరవాయిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**గడివేముల, డిశంబర్23, ప్రభాతవార్త ;** మండలంలోని పెసరవాయి గ్రామంలో రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ గ్రామ టీడీపీ అధ్యక్షురాలు ఒడ్డు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ సభ్యురాలు గౌరుచరితారెడ్డి ఆదేశాల మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ గ్రామ అధ్యక్షులు సోనుబాబు తదితరులు పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, రైతు, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించారు. టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తే అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వారు ప్రజలకు వివరించారు.

## మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**నంద్యాల, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీలపై జరుగుతున్న దాడులను పూర్తిస్థాయిలో నిలువరించాలని ఎస్సీ,స్టీ, బిసి,మైనార్టీ విద్యార్థి యువజన సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ షేక్ రియాజ్, ముస్లీం ఫెడరేషన్ యూత్ కన్వీనర్ సుహైల్‌రాణ, ముస్లీం జేఏసి కన్వీనర్, కో-కన్వీనర్, అతావుల్లా ఖాన్, గన్నీ కరీమ్‌లు పేర్కొన్నారు. పట్టణంలోని పాత సిటిలోని గాంధీచౌక్ నందు ధర్నా, నిరసన కార్యక్రమాని ్న శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భ:ంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే వ్యక్తులపై దాడులు, హత్యలుచేయడం సిగ్గు సిగ్గుగా ఉందని పేర్కొన్నారు. నరసరావుపేటలో హత్యకు గురైన షెక్ ఇబ్రహిం మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని వారి కుటుంబానికి కోటి రుపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, మృతి కేసును వెంటనే ఫాస్టుట్రాక్ కోర్టుకు బదిలీచేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేఅనుచరులు చేసిన ఈ సంఘటనపై రాష్ట్రంలో ప్రతిఒక్కరు ఖండించాలని పేరొ ్కన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వక్ఫ్‌బోర్డు భూము లు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు.ముస్లిం ప్రజల మీద పదవులు తెచ్చుకున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర అధికార పార్టీనాయకులు ఏవరు ఖండించక పోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు మహాబూబ్ బాష, మైనార్టీ నాయకులు ముల్లా ఖాజా వుశేన్, కరిముల్లా, దివాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్లా, మస్తాన్‌ఖాన్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో సులభరీతిలో ఐటీ ఫైలింగ్ సౌకర్యం

**ఆదోనిటౌన్, డిశంబర్23, ప్రభాతవార్త ;** త్వరలో ఆదాయ పన్నుశాఖ సులభతరంలో ఇన్‌కమ్ ట్యాక్స్ ఫైలింగ్ చేసుకునేందుకు అన్ని ఆప్షన్‌లు ఉన్న సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయడం జరుగుతుందని ఆదాయ పన్నుశాఖ తిరుపతి ప్రిన్సిపాల్ కమిషనర్ దుర్గేష్ సామాట్ (ఐఆర్ఎస్) తెలిపారు. శుక్రవారం స్థానిక ద్వారకా ఫంక్షన్మఆలులో స్థానిక ఆదాయ పన్నుశాఖ అధికారి స్టెల్లారోసలీండ్ అధ్యఓతన ఆదాయ పన్ను చెల్లింపుదారులకు పన్ను చెల్లింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయ పన్ను చెల్లింపుదారులు పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఓటర్‌కార్డు బ్యాంకులో లింకు చేయాలన్న ఇబ్బందుల నుంచి తొలగించేందుకు ఐటీశాఖ త్వరలో అన్ని ఒకే ఫార్మాట్‌లో ఉండేలా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయనున్నదని చెప్పిపరు. ఇలంటిప్పుడు ఏ ఒక్కరు బ్యాంకు, ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదన్నారు. ఐటీ ఫైలింగ్ చేసేందుకు సులభతరమవుతుందన్నారు. అనంతరం పన్ను చెల్లింపుదారులకు సందేహాలు, అనుమానాలను నివృత్తి చేశారు. ఈ మేరకు స్థానిక వయవసాయ మార్కెట్‌యార్డులోని కమిషన్ ఏజెంట్లు, టీడీఎస్ కట్టేందుకు నిరాకరిస్తున్నాని, తాము సెల్లర్‌లు (విక్రేత) కాదని చెబుతునాన్నఇ, సంబంధిత అధికారులకు సలహాలు ఇవ్వాలని కాటన్‌మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి తెలిపారు. అందుకు వెంటనే కమీషన్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, సభ్యుడు కొల్లి నాగరాజుశెట్టి తాము రైతు నుంచి వ్యాపారస్థుడికి మధ్యవర్తిగా ఉంటూ అమ్మకాలు జరుపుతామని, తమకు వచ్చే చిన్న ఆదాయం కమీషన్‌కు తామెందుకు టీడీఎస్ కట్టేందుకు ఆస్కారం ఉంటుందో తెలియజేయాలన్నారు. దీంతో కమిషనర్ రెండు రకాల కమిషన్ ఏజెంట్లు ఉన్నారని, ఇతర ప్రాంతాల్లో ఎలా ఉందో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని సమాధానమిచ్చారు. అలాగే ట్యాక్స్ డిడెక్షన్ అయిన ఒకటి రెండు సంవత్సరం కాలమవతుఉన్నా రికవరీ కావడంలేదని, త్వరగా వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఎండోమెంట్ ఆలయాల నుంచి 22 శాతం ఆదాయ పన్ను చెల్లించినా కూడా ఐటీ ఫైలింగ్ చేయాలని అడుగుతున్నట్లు ఆడిటర్ ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సీనియర్ సిటీజన్‌కు ఎక్స్‌ఫెండేచర్ ఖర్చులు ఎక్కువయ్యాయని, ట్యాక్స్ డిటెక్షన్ పెంచాలని మరొకరు తెలిపారు. ఈ కార్యక్రంలో ఐటీశాఖ జాయింట్ కమిషన రిఅనీష్ ఖాన్(ఐఆర్ఎస్), డిప్యూటీ కమిషనర్ రాజారెడ్డి (ఐఆర్ఎస్), ట్యాక్స్ బార్ అసోసియేషన్ గౌరవవ్యాక్షులు విశ్వనాథరెడ్డి, అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షుడు విట్టా సురేష్‌బాబు, ఇండియన్ మెడి కల్ అసోసియేషన్ కేంద్ర, రాష్ట్రకమిటీ సభయలు డా.గోపీనాథ్, క్రిష్ణమూర్తి, స్థానిక సభ్యులు డా.శ్రీనివాసులు, డా.వెంకటేష్, వ్యాపారవేత్తలు సోమశేఖం గౌడ్, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం పన్ను చెల్లింపుదారులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన స్థలాలను స్వాధీనం చేసుకోవాలి

**కౌతాళం, డిశంబర్23, ప్రభాతవార్త ;** కౌతాళంలోని స్థానిక వైఎస్సార్ నగర్‌కు చెందిన 239/బీఏలో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని తహసీల్దార్, ఎంపీడీఓ, సబ్‌కలెక్టర్‌కు ఇప్పటికే ఫిర్యాదు చేయడం జరిగిందని జనసేన మండల నాయకులు రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కానీ అధికారుల్లో ఎలాంటి చలనం లేదన్నారు. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు అలసత్వం వహిస్తున్నారన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమంటూ చెబుతూ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. స్థలాలను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ స్పందిస్తూ పంచాయతీ కార్యదర్శికి ఈ పత్రాన్ని సిఫారస్ చేస్తామని, కబ్జాదారులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## 'క్రిస్‌మస్ వేడుకలకు ముస్తాభవుతున్న ప్రార్థనా మందిరాలు'





**కొలిమిగుండ్ల, డిసెంబరు 23, ప్రభాతవార్త :** క్రైస్తవుల అరాధ్యదైవం క్రీస్తు పుట్టినరోజు వేడుకలకు సర్వం సిద్ధమైంది. శనివారం రాత్రికి ప్రారంభమయ్యో క్రిస్‌మస్ వేడుకలకు మండలంలోని బెలుం, నందిపాడు, తిమ్మనాయినిపేట, తుమ్మలపెంట, కొలిమిగుండ్ల, కల్వటాల తదితర గ్రామాల్లోని ప్రార్థనామందిరాల్లో ప్రత్యేక ఏర్పాట్లతో అందంగా ముస్తాభయ్యాయి. చర్చిలు, ప్రార్థనామందిరాలను నిర్వాహకులు అందంగా అలంకరించి ప్రత్యేక లైటింగ్‌లతో రంగురంగుల విద్యుద్దీకరణలతో సిద్ధంచేశారు. వందలాది మంది క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనల కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రత్యేక ప్రార్థనలు కేకు కటింగ్‌ల ద్వారా క్రిస్‌మస్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు క్రైస్తవసోదరులు పెర్కొన్నారు. మరోవైపు పలువురు క్రిష్టియన్స్ తమ ఇళ్లవద్ద క్రీస్తు జన్మించిన పశువులపాకను ఏర్పాటుచేసి, క్రీస్తు ప్రతిమను అందులోవుంచి వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం నుండే పలుచర్చిల వద్ద క్రిస్‌మస్ సందడి వాతావరణం, క్రైస్తవ సోదరుల హడావుడి నెలకొననుంది.

## 27వ అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సి.డి.పి.ఓ.

**నందికొట్కూరు,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** పట్టణంలోని 27వ అంగన్వాడీ కేంద్రాన్ని నందికొట్కూరు ప్రాజెక్టు సి.డి.పి.ఓ.కోటేశ్వరి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సంధర్భంగా రికార్డులను, స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం గర్భవతులకు, బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్ల గురించి వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్నం పౌష్టికాహారం ఇస్తున్నదని కేంద్రాలలోనే తీసుకోవాలని, ఐ.యఫ్.ఏ.క్యాల్షియం మాత్రలను వాడాలని, రక్తశాతం తక్కువ ఉన్న గర్భవతులు, బాలింతలు రాగిపిండి, ఖర్జూరాలు, చిక్కీలు ఏఏ సమయాలలో వాడాలో వారికి సిడిపిఓ సలహాలు సూచనలు ఇచ్చారు. కేంద్రాల నిర్వాహకులు చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు మెను ప్రకారం ఆహారం ఇవ్వాలని తెలిపారు. గర్భవతు లు, బాలింతలు, అంగన్వాడీ కార్యకర్త జి.పుష్పలత, ఆయా మమత పాల్గొన్నారు.



